12మందికి ప్రతిభా పురస్కారాలు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 18 : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022గాను ప్రతిభా పురస్కారాలను ప్రకటించింది. వైద్యం వెంకటేశ్వరాచార్యులు(కవిత్వం), డాక్టర్ డి.రాజారెడ్డి(పరిశోధన), అన్నవరం శ్రీనివాస్(చిత్రలేఖనం), టి.గంగాధర్(శిల్పం), డాక్టర్ పసుమర్తి రామలింగశాస్త్రి(నృత్యం), డాక్టర్ పుప్ప వేణుగోపాలరావు(సంగీతం), ఆర్.దిలీప్‌రెడ్డి(పత్రికారంగం), బి.హెచ్.కళ్యాణి(నాటకం), కొంకుల్ల యల్లయ్య(జానపద కళారంగం), డాక్టర్ గండ్ర లక్ష్మణరావు(అవధానం), ఆచార్య కొలకలూరి మధుజ్యోతి(ఉత్తమ రచయిత్రి), దేవులపల్లి కృష్ణమూర్తి(నవల, కథ)లకు ప్రతిభా పురస్కారాలను ప్రకటించారు. ఒక్కొక్కరికీ రూ.20,116 నగదు పురస్కారంతో మార్చి 28న తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అందజేసి సత్కరించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్ వెల్లడించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

హిమాయత్‌నగర్, మార్చి 18 : యువతులు, మహిళలు, గృహిణులు స్వయం ఉపాధి పొందేందుకు పలు రంగాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు మదర్ రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి శశి వంద్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యూటీషియన్, మేకప్, హెయిర్ డ్రెసింగ్, మెహందీ, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 25వ తేదీలోపు మెహిదీపట్నం, విద్యానగర్‌లోని తమ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని సూచించారు. పూర్తి వివరాలకు 9849095514 సంప్రదించాలని కోరారు.

ఇంటిగ్రేటెడ్ స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ

సిటీబ్యూరో, మార్చి 18(నమస్తే తెలంగాణ) : సీఎస్ఐఆర్ కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను ఎన్జీఆర్ఐ నిర్వహిస్తున్నది. అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెషన్‌లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక సదస్సుల్లో అనలైటికల్ జియో కెమిస్ట్రీపై విద్యార్థులు, స్కాలర్లకు అవగాహన కల్పించారు. 10 రోజుల సెషన్‌లో భాగంగా విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణనిచ్చారు. కాగా పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్జీఆర్ఐ వర్గాలు వెల్లడించాయి.

ఎంఎన్‌జే డైరెక్టర్‌గా డాక్టర్ శ్రీనివాస్

సిటీబ్యూరో, మార్చి 18 (నమస్తే తెలంగాణ): ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్‌గా డాక్టర్ శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. మొన్నటి వరకు డైరెక్టర్‌గా ఉన్న డా.జయలత సూర్యాపేట మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పదోన్నతిపై వెళ్లడంతో ఆ స్థానంలో ఎంఎన్‌జేలో సర్జికల్ అంకాలజీ విభాగాధిపతిగా పనిచేస్తున్న ప్రొఫెసర్ శ్రీనివాస్‌ను డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు మెరుగైన చికిత్స అందించడం ఎంత ముఖ్యమో, క్యాన్సర్ వ్యాధులు రాకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం అంతకంటే ముఖ్యమన్నారు.

ఆటిజంపై అవగాహన అవసరం

సిటీబ్యూరో, మార్చి 18 (నమస్తే తెలంగాణ) : రోజురోజుకు పెరుగుతున్న ఆటిజం కేసులకు తోడు ప్రతి 100మందిలో ఒకరు ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏఎస్‌డీ) ద్వారా ప్రభావితమవుతున్నారని, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సీఎండీ డా.రమేశ్ కంచర్ల అన్నారు. పెరుగుతున్న ఆటిజం కేసుల నేపథ్యంలో సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో 'ఆటిజం ఒడిస్సీ' పేరిట ఈనెల 16, 17వ తేదీలలో జాతీయ సదస్సును నిర్వహించినట్లు తెలిపారు. పీడియాట్రిషియన్ డాక్టర్ ప్రతిమగిరి మాట్లాడుతూ పెరుగుతున్న కేసులను సమర్థవంతంగా ఎదుర్కొని వాటి నివారణకు కృషి చేయాలన్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 300లకు పైగా ఆటిజం థెరపీ సెంటర్లు ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యలో చేరిక, సవాళ్లతో కూడిన ప్రవర్తన నిర్వహణ, ఇంద్రియ సమస్యలు, కమ్యూనికేషన్, ఉపాధి అవకాశాలపై వర్క్ షాప్ నిర్వహించారు.

ఓటింగ్ శాతం పెరగాలి

ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- విద్వేషాలు రెచ్చగొడితే.. చర్యలు తప్పవు
- ప్రచార సభలకు 48గంటల ముందే అనుమతి తీసుకోవాలి
- ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్, సీపీ శ్రీనివాస్ రెడ్డి
- ఫిర్యాదుల కోసం 'టోల్ ఫ్రీ నంబర్ 1950, సి-విజిల్' ఏర్పాటు

సిటీబ్యూరో, మార్చి 18 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానే దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాల్సి ఉంటుందని జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కమిషనర్, సీపీలు సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేలా రాజకీయ పార్టీల తరపున కృషి చేయాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కమిషనర్ కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు ఇస్తామని, అయితే కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, మాన్యువల్‌గా అనుమతులు ఇవ్వమని అన్నారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. మతం, కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, ప్రచారం నిర్వహించరాదని కమిషనర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసీసీ, సర్వేలెన్స్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్స్ బృందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని టోల్ ఫ్రీ నంబర్ 1800-599-2999కు సూచించారు. 24 గంటల పాటు పని చేస్తాయని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఫారం 7, 8 క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ మార్చి 23 వరకు తీసుకుంటామని ఫారం 6 మాత్రం చివరి నామినేషన్ 10 రోజుల ముందు వరకు తీసుకుంటామని పేర్కొన్నారు.

200 మీటర్ల లోపు పొలిటికల్ పార్టీల బూత్‌లు ఉండరాదు : శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ కమిషనర్

కుల, మతాల ప్రాతిపదికన ఓట్లు అడగరాదని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెచ్చగొట్టే విధంగా మాట్లాడ రాదని, వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఓటర్లను తప్పు దోవ పట్టించే విధంగా సమాచారం ఇవ్వడం, వ్యవహరించడం, మహిళల గౌరవానికి భంగం కలిగించే విధంగా మాట్లాడటం, గురుద్వారా, మసీదులు, చర్చిలు, దేవాలయాలు ఎన్నికల ప్రచారానికి వినియోగించుకోవడం, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, తదితరాలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘనగా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపు పొలిటికల్ పార్టీల బూత్‌లు ఉండరాదని చెప్పారు. లైసెన్స్ వెపన్స్ ఉంటే డిపాజిట్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, ఈవీడీఎం ప్రకాశ్ రెడ్డి, ఎన్నికల విభాగం అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు కె.కృష్ణదాస్, ఎన్.విజయ్ కుమార్, ఎంఐఎం నుంచి కార్వాన్ శాసన సభ్యులు కౌసర్ మోయినుద్దీన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు జి.నిరంజన్, పి.రాజేశ్ కుమార్, వాజిద్ హుస్సేన్, బీజేపీ ప్రతినిధులు కొల్లూరి పవన్ కుమార్, వి.ఎస్.భరద్వాజ్, సీపీఎం పార్టీ ప్రతినిధి శ్రీనివాస్, బీఎస్పీ ప్రతినిధి కె.నందీశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి పార్లమెంట్‌లో..

37,28,417 ఓటర్లు

- దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం
- మూడు ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు
- విధి నిర్వహణలో 19,448 మంది సిబ్బంది
- కలెక్టరేట్‌లోనే నామినేషన్ల స్వీకరణ
- వివరాలు వెల్లడించిన మేడ్చల్ కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, మార్చి 18 (నమస్తే తెలంగాణ) : దేశంలోనే ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.

నియోజకవర్గాల వారీగా ఏఆర్ఓల నియామకం

నియోజకవర్గం	ఏఆర్ఓ
మేడ్చల్	కె.వెంకట ఉపేందర్‌రెడ్డి(ఆర్డీవో -కీసర)
మల్కాజిగిరి	ఎన్.రవికిరణ్(జోనల్ కమిషనర్-సికింద్రాబాద్)
కుత్బుల్లాపూర్	సైదులు పులి(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్)
కూకట్‌పల్లి	అభిలాష అభినవ్(జోనల్ కమిషనర్-కూకట్‌పల్లి)
ఉప్పల్	అభిషేక్ అగ్గస్త(అడిషనల్ కలెక్టర్-మేడ్చల్)
ఎల్బీనగర్	ముకుందరెడ్డి(జోనల్ కమిషనర్-ఎల్బీనగర్)
కంటోన్మెంట్	మధుకర్‌నాయక్(సీఈవో-కంటోన్మెంట్ బోర్డు)

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఓటర్ల సంఖ్య-37,28,417

నియోజకవర్గం	పోలింగ్ స్టేషన్లు	పురుషులు	మహిళలు	ట్రాన్స్ జెండర్	మొత్తం
మేడ్చల్	580	336594	321541	55	658190
మల్కాజిగిరి	411	251376	248148	12	499536
కుత్బుల్లాపూర్	582	372639	339962	138	712759
కూకట్‌పల్లి	417	246371	225386	121	471878
ఉప్పల్	407	276486	257037	39	533544
కంటోన్మెంట్	232	126145	125907	08	252060
ఎల్‌బీనగర్	570	312163	288153	134	600450

నామినేషన్ల స్వీకరణ జిల్లా కలెక్టరేట్‌లోనే

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజవర్గం పరిధిలో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ స్వీకరించనున్నారు. వచ్చే నెల 18 నుంచి 25 వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఎన్నికల విధి నిర్వహణలో 19,448 మంది సిబ్బంది పాల్గొనున్నారు. ఇందులో అన్ని విభాగాలకు చెందిన అధికారులు ఉన్నారు.

మూడు ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు

మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల ఓట్లను కీసర మండలం బోగారంలోని హోళీమేరి కళాశాలలో లెక్కించనుండగా, ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్లను సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియం, కంటోన్మెంట్ నియోజకవర్గం చెందిన ఓట్లను సీఎస్ఐ వెస్లీ గ్రౌండ్‌లో లెక్కించనున్నారు.

ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరణ చేయాలి

సి-విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు వెంటనే స్పందిస్తూ ఆ ప్రాంత ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ బృందాలు, ఎంసీఎంసీ నోడల్ అధికారికి అందించాలని ఎన్నికల అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో పోలీస్, ఎక్సైజ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, అడిషనల్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ధేశిత సమయంలో ఆధారాలు సేకరించాలని, సీజ్ చేసిన డబ్బులు వస్తువులను (ESMS) యాప్‌లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరణ చేయాలని, తనిఖీల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, జోనల్ కమిషనర్లు అభిలాష అభినవ్, రవికిరణ్, ముకుంద రెడ్డి, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ హన్మంతరావు, కీసర ఆర్డీఓ వెంకటఉపేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డీఓ శ్యామ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి వర్సిటీలో విద్యార్థుల ఆందోళన

మేడ్చల్, మార్చి 18 : అన్యాయంగా తమను డిటైండ్ చేసి.. తమ బతుకులతో చెలగాటం ఆడుతున్నారని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ కోర్సు చేస్తున్న విద్యార్థులు సోమవారం ఆందోళనకు దిగారు. తమను కావాలనే డిటైండ్ చేసి తృతీయ సంవత్సరంలో అడుగుపెట్టకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో యూనివర్సిటీకి చేరుకున్న పోలీసులు విద్యార్థులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. పలువురు విద్యార్థి సంఘాల నాయకులు అక్కడికి చేరుకొని, విద్యార్థులకు మద్దతుగా నిలిచారు. అంతలోనే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు యూనివర్సిటీకి చేరుకొని, విద్యార్థులకు మద్దతుగా నిలవడంతో ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయాయి. కావాలనే 70 మందిని డిటైండ్ చేశారని, సప్లిమెంటరీ పరీక్షల్లో 20 మందిని ఫెయిల్ చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల ఎదుట మల్లారెడ్డి దిష్టిబొమ్మను విద్యార్థులు దహనం చేశారు.

దురుద్దేశంతోనే విద్యార్థులను రెచ్చగొడుతున్నారు..

దుండిగల్, మార్చి 18 : తమ విద్యాసంస్థలు, సేవలపై కావాలనే కొందరు బురదజల్లుతున్నారని మల్లారెడ్డి హెల్త్ సిటీ సీఎండీ డా.భద్రారెడ్డి, ఎండీ డా.ప్రీతిరెడ్డి, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డీన్ డాక్టర్ రాజారెడ్డి పేర్కొన్నారు. సోమవారం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి హెల్త్ సిటీ సీఎండీ డా.భద్రారెడ్డి, ఎండీ.డా.ప్రీతిరెడ్డి

సాయంత్రం సూరారంలోని మల్లారెడ్డి వైద్యశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థులు ద్వితీయ సంవత్సరం నుంచి తృతీయ సంవత్సరానికి వెళ్లాలంటే మొదటి సంవత్సరం పాస్ కావాల్సి ఉంటుందని తెలిపారు. కావాలనే కొంతమంది ఈ విషయాన్ని రాజకీయం చేస్తున్నారని, రౌడీయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. సోమవారం మైసమ్మగూడలోని యూనివర్సిటీలోకి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ప్రవేశించి సిబ్బందిని దుర్భాషలాడటంతో పాటు ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారని, విద్యార్థులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారని తెలిపారు. గడిచిన 35 ఏండ్లుగా తాము విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ ప్లేస్‌మెంట్లను అందిస్తున్నట్లు తెలిపారు. 2వేల మంది విద్యార్థులు అగ్రికల్చర్ విద్యను చదువుతుండగా కేవలం 22మంది మాత్రమే డిటెండ్ అయ్యారని, ఐదు సార్లు అవకాశం కల్పించినప్పటికీ ఉత్తీర్ణులు కాకపోవడంతోనే డిటెండ్ అయినట్లు స్పష్టం చేశారు. దీన్ని అదనుగా భావించిన మైనంపల్లి హన్మంతరావు 100మందిని తమ యూనివర్సిటీ క్యాంపస్‌లోకి పంపి హంగామా సృష్టించడంతో పాటు తన తండ్రి, మాజీ మంత్రి మల్లారెడ్డి ఫొటోను దగ్ధం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చదవకున్నా పాస్ చేస్తే బయటికి వెళ్లిన విద్యార్థులు సమాజానికి ఎలా సేవలు అందిస్తారని ప్రశ్నించారు.

పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో రిజిస్ట్రార్ ఫిర్యాదు

కుత్బుల్లాపూర్, మార్చి 18 : మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీపై సోమవారం కొంతమంది వ్యక్తులు చేసిన దాడిపై యూనివర్సిటీ రిజిస్ట్రార్ పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 24మంది గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి

పకడ్బందీగా అమలు

కలెక్టరేట్‌లో సువిధ, మానిటరింగ్ సెల్ ఏర్పాటు

సిటీబ్యూరో, మార్చి 18 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సముదాయంలో సువిధ, మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసేందుకు గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సదానందం, ఐటీ సెల్ ప్రదీప్ సింగ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలి

ఎన్నికల అధికారి, మేడ్చల్ కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 18 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎన్నికల అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదు రవాణా సమయంలో అవసరమైన మేరకు క్యూఆర్ కోడ్‌ను తప్పనిసరిగా చూపించాలని, నగదు లావాదేవీలు, రవాణా చేసేటప్పుడు తగిన ఆధారాలతో జరగాలని, రూ.50 వేల కంటే ఎక్కువ ఉన్నట్లయితే అందుకు తగిన రుజువులు, ధ్రువీకరణ పత్రం జతచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య చరిత్ర నేటి తరానికి తెలియాలి

దొడ్డి చంద్రయ్యను శాలువాతో సన్మానిస్తున్న సినిమా డైరెక్టర్ సేనాపతి

సుల్తాన్‌బజార్, మార్చి 18 :తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చరిత్ర నేటి తరానికి, భవిష్యత్ తరాలకి తెలియాల్సిన అవసరం ఎంతో ఉన్నదని దొడ్డి కొమురయ్య మనువడు దొడ్డి చంద్రయ్య పేర్కొన్నారు. సోమవారం హనుమాన్ టెక్డీలోని బీసీసీఈ భవన్‌లో దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణం 33 జిల్లాల కమిటీల సమావేశం దొడ్డి కొమురయ్య సినిమా డైరెక్టర్ ఎం.సేనాపతి అధ్యక్ష తన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దొడ్డి చంద్రం హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కంది సూర్యనారాయణ, మర్కంటి భూమన్న, పచ్చిపాల సుబ్బయ్య, దూడల బుచ్చయ్య, ముంజల భిక్షపతి గౌడ్, బల్దే మల్లేషం, టీవీఎన్ స్వామి, రావుల సురేశ్, ఆంజనేయులు, సునీల్ చంద్ర, పోతిరెడ్డి రమణ, కొత్తపల్లి మల్లయ్య, రాములు నేత, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీకి బుద్వేల్ లేఅవుట్ అభివృద్ధి పనులు

సిటీబ్యూరో, మార్చి 18 (నమస్తే తెలంగాణ): నగర శివారు ప్రాంతాల్లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సంస్థ చేపట్టిన లేఅవుట్‌లలో అభివృద్ధి పనుల బాధ్యతను ఎన్‌సీసీ నిర్మాణ సంస్థకు అప్పగించినట్లు సమాచారం. రాజేంద్రనగర్ సమీపంలోని బుద్వేల్ రెవెన్యూ పరిధిలో సుమారు 182 ఎకరాల ప్రభుత్వ భూమిని లేఅవుట్ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఔటర్ రింగు రోడ్డు, హిమాయత్‌సాగర్ జలాశయం సమీపంలో ఉన్న ఈ లేఅవుట్ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత నెలకొంది. ఇప్పటికే లేఅవుట్‌లోని ప్లాట్లను ఎకరాల చొప్పున గత కేసీఆర్ ప్రభుత్వం ఆన్‌లైన్ వేలంలో విక్రయిస్తే మంచి ఆదాయం వచ్చింది. దీంతో ఈ లేఅవుట్ అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని మౌలిక వసతులను కల్పించాలని హెచ్ఎండీఏ నిర్ణయించింది. కోకాపేట లేఅవుట్ తరహాలోనూ ఔటర్ రింగు రోడ్డు నుంచి నేరుగా బుద్వేల్ లేఅవుట్‌లోకి వెళ్లేలా రోడ్డు మార్గాన్ని నిర్మించాలని నిర్ణయించారు. అదే విధంగా మోకిలలో హెచ్ఎండీఏ అభివృద్ధి చేస్తున్న మరో లేఅవుట్‌లోనూ మౌలిక వసతుల కల్పన కోసం గత నెలలో టెండర్లు పిలిచారు. ఈ రెండు లేఅవుట్లలో అభివృద్ధి పనులను సుమారు రూ.420 కోట్లతో చేపట్టే బాధ్యతను ఎన్‌సీసీ సంస్థకు హెచ్ఎండీఏ అప్పగించినట్లు తెలిసింది. కాగా బుద్వేల్ లేఅవుట్ కోసం సుమారు రూ.354 కోట్లు, మోకిల లేఅవుట్ కోసం రూ.47 కోట్లతో వేర్వేరుగా టెండర్లు పిలిచారు. టెండరు ప్రక్రియ పూర్తి కావడంతో చివరకు రెండు లేఅవుట్లలో అభివృద్ధి పనులను ఎన్‌సీసీ సంస్థ చేపట్టనున్నట్లు తెలిసింది. గతంలోనూ కోకాపేట నియోపోలీస్ లేఅవుట్‌ను సైతం ఎన్‌సీసీ సంస్థ చేపట్టింది.

ఆటో బతుకులు సీరియల్‌తో కనువిప్పు కలగాలి

బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు మారయ్య

వెబ్ సీరియల్ బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్‌కేవీ అధ్యక్షుడు మారయ్య, టీజీపీఏ అధ్యక్షుడు యాదయ్య, నటుడు రవికుమార్ తదితరులు

ఖైరతాబాద్, మార్చి 18 : ఆటో డ్రైవర్ల జీవితమే ఇతివృత్తంగా నిర్మించిన వెబ్ సీరియల్ 'ఆటో బతుకులు' ప్రభుత్వానికి కనువిప్పు కావాలని బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య అన్నారు. వంద ఎపిసోడ్లతో ముందుకు వస్తున్న 'ఆటో బతుకులు' వీక్లీ వెబ్ సీరియల్, బ్రోచర్లను మారయ్యతో పాటు టీజీపీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు మొతుకూరి యాదయ్య, నటుడు ఆటో రవికుమార్, చిత్ర యూనిట్ సభ్యులు దార మధు, మాతంగి శివరాజ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత బస్సు పథకం వల్ల ఎందరో ఆటోడ్రైవర్లు తమ జీవన భృతిని కోల్పోయారన్నారు. ఇప్పటికే రవాణా శాఖ మంత్రిని రెండు సార్లు కలిశామని, ఆ